నేడు తిరునక్షత్రం హనుమాన్ జయంతి ఉత్సవాలు

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్‌లోని ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో 1వ తేదీన తిరునక్షత్రం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు కె. చెన్నకేశవాచార్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 6గంటలకు విశేష పంచామృతాభిషేకం, 7.30 గంటలకు సహస్రనామ అర్చన (ఆకు పూజ), తీర్థప్రసాద గోష్ఠి, ఉదయం 10 గంటలకు ప్రసన్నాంజనేయస్వామి వారి భజన బృందం కార్యక్రమం, మధ్యాహ్నం 12.30 గంటలకు మహా అన్నసమారాధన, సాయంత్రం 6గంటలకు పురవీధులలో ఊరేగింపు, రాత్రి 8గంటలకు మంగళహారతి, సేవాకాలం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.
అడ్వకేట్ ట్రస్టుకు గ్రాంట్ మంజూరు హర్షణీయం

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మూసాపేట: హబీబ్‌నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ శంకర్ తెలిపారు. శనివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు హబీబ్‌నగర్, ఆంజనేయనగర్, రోడ్డు నెంబర్ 1, ప్రగతి నగర్, వసుంధర ఆసుపత్రి, పవర్‌నగర్, మూసాపేట ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు కేపీహెచ్‌బీ 15వ ఫేజు, కైత్లాపూర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కూరగాయల ధరలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రైతు బజార్‌లో కూరగాయల ధరలు కిలో రూపాయల్లో.. టమాట 27, వంకాయ 23, బెండకాయ 38, పచ్చిమిర్చి 50, బజ్జీమిర్చి 45, కాకరకాయ 38, బీరకాయ 35, క్యాబేజి 16, బీన్స్ 125, క్యారెట్ 40, గోబిపువ్వు 18, దొండకాయ 23, చిక్కుడుకాయ 65, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 17, క్యాప్సికం 55, ఆలుగడ్డ 31, కీరా 18, దోసకాయ 23, సొరకాయ11, పొట్లకాయ 18, కంద 65, ఉల్లిపొరక 65, ఉల్లిగడ్డ 29, మామిడికాయ 10 నుంచి 15, అరటికాయ 8 నుంచి 10, చామగడ్డ 40, ముల్లంగి 4 నుంచి 5, చిలగడ దుంప 28, గుమ్మడికాయ 35, నిమ్మకాయలు 65 నుంచి 75, మునగకాయలు 4 నుంచి 5, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 220, అల్లం 200, వెల్లుల్లి 240, చింతపండు 120, పండుమిర్చి 80, ఉసిరి 40, వేరుశెనగ నూనె 165, పామాయిల్ నూనె 97లుగా ఉన్నాయి.

రేపు మహిళలకు ఉచిత వైద్య శిబిరం

మోతీనగర్: జేజే ఆస్పత్రి ఆధ్వర్యంలో సేవా భారతి పబ్లిక్ చారిటబల్ ట్రస్ట్, సాయి ప్రసాద్ సేవా ట్రస్ట్, శృంగేరి శంకరమఠం మోతీనగర్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. మోతీనగర్‌లోని శృంగేరి శారద శంకరమఠం ఆవరణలో జూన్ 2న ఆదివారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ప్రముఖ వైద్యురాలు గైనకాలజిస్ట్ జయంతిరెడ్డి పర్యవేక్షణలో వైద్య పరీక్షలతో పాటు బ్రెస్ట్ కేన్సర్, స్క్రీనింగ్, ఈటీసీ సెవరెల్ కేన్సర్‌పై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అడ్వకేట్ ట్రస్టుకు గ్రాంట్ మంజూరు హర్షణీయం

కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి



కూకట్‌పల్లి: రాష్ట్ర అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్టుకు రూ.7 కోట్ల నిధులను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేయడంపై కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.గోవర్ధన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ గ్రాంట్ 2018–19 వరకు ఎన్‌రోల్ చేసుకున్న అడ్వకేట్లకు మాత్రమే ఈ ఇన్‌స్రూ వర్తిస్తుందన్నారు. అయితే 2019 నుంచి 2024 వరకు అనేక మంది యువ న్యాయవాదులు ఎన్‌రోల్ చేసుకున్నారని గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. పాత వారితో పాటు కొత్త వారికి కూడా ఈ ఇన్‌స్రూ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

దుస్తుల పంపిణీ

మోతీనగర్: ప్రతి ఒక్కరూ సంపాదించిన దానిలో కొంతైనా సమాజానికి వెచ్చించాలని అప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని మాజీ కౌన్సిలర్ సీహెచ్. సత్యనారాయణ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ బంజారాహిల్స్ శాఖ సీనియర్ సభ్యుడు మురళీ కృష్ణమాతృమూర్తి జ్ఞాపకార్థం పలు విభాగల్లో పనిచేసే సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణ మాట్లాడుతూ.. తల్లిదండ్రులను పూజించటం, పెద్దలను గౌరవించటం వంటివి చిన్నతనం నుంచే పిల్లలకు నేర్పాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో చంటి పిల్లల్లాగా కంటికి రెప్పలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, నాగుల సత్యం గంగపుత్ర, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతిని పరిరక్షించాలి

రాయదుర్గం: సాంస్కృతిక వైవిధ్యాన్ని పరిరక్షించాలని యునెస్కో న్యూఢిల్లీ సాంస్కృతిక శాఖాధిపతి జున్హిహాన్ పేర్కొన్నారు. హెచ్‌సీయూలో వీసీ బీజేరావు పర్యవేక్షణలో స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ ఆధ్వర్యంలో 'భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల సందర్భంలో సాంస్కృతిక వైవిధ్యాన్ని నిలబెట్టుకోవడం' అనే అంశంపై ఆన్‌లైన్ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతిని కాపాడడంలో సమయోచితంగా, సందర్భోచితంగా వ్యవహరించాలన్నారు. సదస్సులో సాహిత్యం, భాషాశాస్త్రం, అనువాదం, జానపద సంస్కృతి అధ్యయనాలకు చెందిన ప్రముఖులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. సాంకేతిక పరిశ్రమలలో వైవిధ్యం, సమగ్ర రూపకల్పన సూత్రాలను ప్రోత్సహించడం అత్యవసరమన్నారు. కార్యక్రమంలో హ్యుమానిటీస్ స్కూల్ డీన్ ప్రొ.ప్రభాకర్‌రావు, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ సీసీఆర్‌టీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాహుల్‌కుమార్, హెచ్‌సీయూ ప్రొఫెసర్ ప్రమోద్‌నాయర్ ప్రసంగించారు.

'అగాధంలోంచి ఆకాశంలోకి' పుస్తకావిష్కరణ

మాదాపూర్: తెలివితేటలు, సృజనాత్మకత ఉంటే డబ్బు దానంతట అదే వస్తుందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు అన్నారు. శుక్రవారం మాదాపూర్‌లోని మహేంద్ర టెక్ ఆడిటోరియంలో టి.ఎస్.మనోహరన్, వి.పట్టాభిరామ్ రచించిన 'అగాధంలోంచి ఆకాశంలోకి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలివి, జాగరూకత, నీతి, నిజాయతీ, పారదర్శకతను పాటిస్తే ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థాయిని పొందవచ్చన్నారు. కుటుంబం నుంచి సంస్థ వరకు డబ్బుల విషయంలో నిజాయతీగా ఉండాలన్నారు. పతనం అంచులో ఉన్న సత్యం సంస్థను నిలబెట్టిన తీరును వివరించిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. సెంట్రల్ విజిలెన్స్ మాజీ కమిషనర్ కేవీ చౌదరి, స్టాండింగ్ ఎక్స్‌టర్నల్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ సభ్యుడు టి.ఎస్ మనోహరన్ పాల్గొన్నారు.

గుంతల రోడ్లతో అవస్థలు



మియాపూర్‌లో గుంతలుపడ్డ రోడ్లు

మియాపూర్: గుంతలరోడ్లతో ప్రజల అవస్థలు చెప్పనలవికాదు. రోడ్ల మరమ్మతులకు కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఫలితం లేదు. రోడ్లపై అడుగడుగునా గుంతలు దర్శనమిస్తూనే ఉన్నాయి. రోడ్ల నిర్మాణం, మరమ్మతుల సమయంలో నాణ్యత పాటించకపోవడంతో మూణ్నాళ్లకే గుంతలు ఏర్పడుతున్నాయని రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని వెంటనే బాగు చేయాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో లక్షల రూపాయలు వెచ్చించి ప్రధాన రోడ్లలో గుంతలు పూడ్చించారు.
- అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పనులు తూతూ మంత్రంగా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
- మరమ్మతు పనుల్లో నాణ్యత పాటించకపోవడంతో వాహనాల రాకపోకలకు మూడురోజులకే కంకర తేలుతోంది. దీంతో జారి పడే అవకాశం ఉందని వాహనదారులు వాపోతున్నారు.

పనుల్లో నిబంధనలు బేఖాతరు..

- కాంట్రాక్టర్లు ట్రాక్టర్‌లు, ఇతర వాహనాలలో తారు, కంకర మిశ్రమాన్ని తెచ్చి గుంతలు పూడ్చేస్తున్నారు.
- చదును చేయడానికి బూట్లు లేదా చెప్పులతో, పార సహాయంతో అడ్డదిడ్డంగా చదును చేసి వదిలేస్తున్నారు.
- గుంతలలో నీళ్లు ఉన్నా కూడా అలాగే కంకర మిశ్రమాన్ని వేస్తున్నారు. దీంతో వర్షం వచ్చినా,భారీ వాహనాలు వాటిపై నుండి వెళ్లడంతో గుంతలు కంకర తేలిపోతున్నాయి.
- ట్రాక్టర్‌లో ఉన్న కంకర మిశ్రమాన్ని కార్మికులు ఖాళీ చేస్తున్నారే తప్ప ఎలాంటి నియమ నిబంధనలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.
- ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనకు రాకపోవడం, పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనుల నిమిత్తం సీసీ రోడ్లను సైతం మధ్యలో తవ్వి పనులు అయ్యాక సరైన రీతిలో మరమ్మతులు చేయకపోవడంతో రోడ్లు గుంతలుపడుతున్నాయి. సిమెంట్, ఇసుక, కంకర ఒకేసారి కలిపి ఆ గుంతలను పూడ్చివేస్తున్నారు. దీంతో సిమెంట్ రోడ్లు సైతం కొద్ది రోజులకే పాడవుతున్నాయి.

హిందూ ఏక్తా యాత్రకు ఈటలకు ఆహ్వానం



ఆహ్వానపత్రికను ఈటల రాజేందర్‌కు అందజేస్తున్న మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి: హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హిందూ ఏక్తా యాత్రను నిర్వహిస్తారు. ఈసారి కూడా జూన్ 1వ తేదీన హిందూ ఏక్తా యాత్ర నిర్వహించనున్నట్లు స్వచ్ఛ భారత్ అభియాన్ చైర్మన్ మాధవరం కాంతారావు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు బాలాజీనగర్‌లోని శ్రీ సంజీవని హనుమాన్ దేవాలయం నుంచి కూకట్‌పల్లి రామాలయం వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ శోభాయాత్రకు మాజీ మంత్రి ఈటల రాజేందర్, విరించి ఆస్పత్రి చైర్మన్ కొంపెల్ల మాధవీలతకు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ యాత్రలో హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంతారావు పిలుపునిచ్చారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



నాగేశ్వరరావు (ఫైల్)

మూసాపేట: మతిస్థిమితం లేని ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆల్విన్‌కాలనీకి చెందిన వి.నాగేశ్వరరావు (47) స్థానికంగా ఉండే వాటర్ ప్లాంట్‌లో పనిచేస్తుంటాడు. మతిస్థిమితం సరిగా లేకపోవటంతో వాటర్ ప్లాంట్‌లో పనికోసమని వెళ్లి ఈనెల 26 నుంచి కనిపించలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు బంధువులు, తెలిసిన వారి వద్ద వాకబు చేసినా ఎటువంటి సమాచారం లభించలేదు. దీంతో కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్



కూకట్‌పల్లి: సికింద్రాబాద్ పేరెడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ కార్యకర్తలు, ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పడి జూన్ 2 నాటికి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించ తలపెట్టింది. ఈ ఉత్సవాలకు తెలంగాణ ప్రజలకు రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ప్రజలు భారీగా హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ఉద్యమకారులు హాజరై దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సుదీర్ఘంగా పోరాడిన తొలి, మలిదశ ఉద్యమకారులను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో సన్మానించుకుంటామని తెలిపారు.

'సండే ఈవినింగ్ టాక్'

రాయదుర్గం: బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ఆదివారం 'సండే ఈవినింగ్ టాక్' కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది.'కనెక్ట్ జాయ్' పేరిట స్వీయ అభివృద్ధి కోసం ఆహ్లాదకరమైన, సృజనాత్మకత అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 040–23001234.

ఫోన్ టాపింగ్ వ్యవహారంపై ప్రభుత్వం నిర్లక్ష్యం



ఇందిరా పార్కు ధర్నాచౌక్‌కు తరలి వెళ్లిన మూసాపేట బీజేపీ నాయకులు

మూసాపేట: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ ఫోన్ టాపింగ్ వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బీజేపీ నేతలు నిరసన తెలుపుతున్నారు. ఈ మేరకు ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో శుక్రవారం పార్టీ ధర్నా కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా మూసాపేట అధ్యక్షుడు పిట్ల మనోహర్, రాష్ట్ర ఓబీసీ నాయకులు టి. నాగేశ్వరరావు, మహిళా లీగల్ సెల్ నాయకురాలు సద్గుణరెడ్డి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు పండుగ జానకి, మహిళా నాయకురాళ్లు రాజేశ్వరి, శోభ, వాసవీ, శ్రీకాంత్, కిషోర్, క్రాంతి, రమేష్ తదితరులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

మద్యపానం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అదనపు డీసీపీ జయరామ్, రామస్వామియాదవ్ తదితరులు

రాయదుర్గం: మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని మాదాపూర్ జోన్ అదనపు డీసీపీ ఎస్ జయరామ్ పేర్కొన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం గచ్చిబౌలిలోని కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలని సూచించారు. పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగంతో మనదేశంలో లక్షలాది మంది మృత్యువాత పడుతున్నారన్నారు. నిత్యం నడక, వ్యాయామం, మెడిటేషన్, యోగా, నడక మొదలైనవి కనీసం 40 నిమిషాలు చేయాలని సూచించారు. తాజా ఆకుకూరలు, సీజనల్ పండ్లు, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గుడ్లు, తృణ ధాన్యాలు, డ్రైఫ్రూట్స్, పీచు పదార్థాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వాణిసాంబశివరావు, జనార్దన్, పాలంశ్రీను, ధర్మసాగర్, జీవీరావు, బాలన్న, నేమాని విశ్వశాంతి, జాకీర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

అమతుర్ రెహ్మాన్‌మైమూనకు పీహెచ్‌డీ

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలోని పరిశోధక విద్యార్థినికి పీహెచ్‌డీ డిగ్రీని ప్రకటించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరిశోధక విద్యార్థిని అమతుర్ రెహ్మాన్‌మైమూనా 'సైకలాజికల్ వెల్ బీయింగ్, రెసిలెన్స్ అండ్ ఎమోషనల్ అండ్ సోషల్ ఇంటెలిజెన్స్ అమాంగ్ ఇన్ సర్వీస్ టీచర్స్' అనే అంశంపై భోపాల్‌లోని కాలేజ్ ఆఫ్ టీచర్(సీటీఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇంద్రజిత్‌దత్తా పర్యవేక్షణలో, సీటీఈ ఔరంగాబాద్ ఫ్యాకల్టీ డాక్టర్ బద్రుల్ ఇస్లామ్, భోపాల్ సీటీఈ ఫ్యాకల్టీ డాక్టర్ వి. సక్కీర్ సహ పర్యవేక్షకుల సహకారంతో పీహెచ్‌డీ థీసిస్‌ను సమర్పించారు.

'పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారు'



కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇన్‌చార్జి బండి రమేష్

బాలానగర్: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరేందుకు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని కూకట్‌పల్లి పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఫతేనగర్ డివిజన్ నేతలు అబ్దుల్‌బాకీ, శైలేష్ యాదవ్ ఆధ్వర్యంలో దీన్‌దయాల్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్‌యాదవ్, దుర్గయ్య, కృష్ణారెడ్డి, రామచంద్ర, రాములు, హరిప్రసాద్, నరేందర్, రవి, తదితరులు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి బండి రమేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలైన ట్రాఫిక్, 100 పడకల ఆసుపత్రి వంటి విషయాలను సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అందరి సహకారంతో నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేరి సతీష్‌రెడ్డి, నాగిరెడ్డి, రమేష్, లక్ష్మణ్, శేఖర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయొద్దు



సిండికేట్‌బ్యాంక్ కాలనీలో చెత్త తొలగించిన ప్రాంతంలో చిన్నారులకు పోటీలు నిర్వహిస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని జీహెచ్‌ఎంసీ ఏఎంఓ మమత ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ సిండికేట్ బ్యాంక్‌కాలనీలో ఉన్న గార్బేజ్ పాయింట్‌ను తొలగించారు. అనంతరం అక్కడ స్థానిక పిల్లలతో చెస్, క్యారమ్స్ ఆటల పోటీలను నిర్వహించారు. అక్కడ చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా స్వచ్ఛత ఆటోలకే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ మనోహర్‌రెడ్డి, జవాన్ శంకర్, బుజ్జీ, ఎస్‌ఎఫ్‌ఏ శ్రీనివాస్‌గౌడ్, నవీన్, సంపత్, శ్రీను, కాలనీవాసులు భాస్కర్‌రావు, మాధవరెడ్డి, సామల భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చందనోత్సవం



మూసాపేట డివిజన్ కబీర్‌నగర్‌లోని శివరామాంజనేయ దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం చందనోత్సవం నిర్వహించారు. లలిత పరమేశ్వరి దేవికి విశేష అభిషేకాలు చేశారు. కాల భైరవ ప్రత్యంగిరా దేవికి విశేష అభిషేకం, హోమం, కూష్మాండ పూజ, దీప అర్చన, లలిత పరమేశ్వరి దేవికి చతుషష్టి పూజతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. – మోతీనగర్



